# కాకతీయ సేనానులు.. రాచకొండ పాలకులు

## రేచర్ల పద్మనాయకులు

- బ్రహ్మనాయుడి వీర వైష్ణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన నూతన సామాజిక వర్గమే వెలములు / పద్మనాయకులు.
- బ్రహ్మనాయుడి అనుచరులనే వెలమలు అని పిలిచారు.
- పల్నాటి యుద్ధానంతరం బ్రహ్మనాయుడితో పాటు అతని అనుచరులు కూడా పల్నాడు నుంచి గుత్తికొండకు వచ్చారు.
- తదుపరి బ్రహ్మనాయుడి మరణానంతరం అతని అనుచరులు గుత్తికొండ నుంచి తరిమి వేయటంతో కృష్ణానదిని దాటి తెలంగాణలో నికి ప్రవేశించి, కాకతీయుల అనుమతితో తూర్పు తెలంగాణలో స్థిరపడ్డారు.
- తదుపరి కాకతీయుల కొలువులో సేనాపతులుగా పని చేశారు. వీరిలో రేచర్ల రుద్రుడు, రేచర్ల ప్రసాదిత్యుడు ముఖ్యులు.
- గణపతి దేవుడు యాదవుల వద్ద బందీగా ఉన్నప్పుడు కాకతీయ రాజ్యాన్ని పరిరక్షించి, బంధ విముక్తుడైన తర్వాత రేచర్ల రుద్రుడు రాజ్యాన్ని గణపతి దేవునికి అప్పగించి అతనిచే కాకతీయ రాజ్య స్థాపనాచార్య అనే బిరుదును పొందాడు
- రుద్రమదేవి సింహాసనం అదిష్టించడానికి సహకరించిన ఆమె సేనాని రేచర్ల ప్రసాదిత్యుడు కాకతీయ రాజ్య స్థాపనాచార్య-II, రాయ పితామహాంక అనే బిరుదులు పొందినట్లు వెలుగోటి వారి వంశావళి తెలుపుతున్నది.
- కాకతీయ రాజ్య పతనానంతరం వెలమ నాయకులు మహమ్మదీయుల పాలనను ప్రతిఘటించి రాచకొండ దేవర కొండ/ పద్మనాయక రాజ్యాన్ని స్థాపించారు.

**వెలమ / పద్మ నాయకుల చరిత్ర తెలుసుకోవడానికి ఆధారాలు:**

- వెలుగోటి వారి వంశావళి
- పల్నాటి వీర చరిత్ర
- క్రీడాభిరామం
- రేచర్ల పద్మనాయకుల చరిత్రకు ప్రధాన ఆధారం వెలుగోటి వారి వంశావళి
- వెలమల ప్రసక్తి ఎక్కువగా కనిపించే గ్రంథం. పల్నాటి వీర చరిత్ర
- కాకతీయ కొలువులో వెలమల ప్రాబల్యం వహించిన కాలంలో వరంగల్‌లో పల్నాటి వీర గాథలకు జనాదరణ ఉన్నట్లు బ్రహ్మన్న జీవిత గాథలను చిత్రాలుగా గోడలపై చిత్రీకరించే వారని తెలుపుతున్న గ్రంథం క్రీడాభిరామం.
- రేచర్ల వెలమలు/ పద్మనాయకుల
- మూల పురుషుడు - బేతాళ నాయకుడు
- జన్మస్థలం ఆమనిగంటి పురం, గోత్రం-రేచర్ల
- బేతాళ నాయకుడి అసలు పేరు చెవ్విరెడ్డి. చెవ్వి రెడ్డి పరాక్రమాన్ని గుర్తించిన గణపతి దేవుడు అతడిని ఆమనిగంటి పురం ప్రాంతానికి పాలకుడిగా నియమించి బేతాళ నాయకుడు బిరుదును ప్రధానం చేశాడు.
- తదుపరి బేతాళ నాయకుడి వారసులు కాకతీయుల దగ్గర సైన్యాధిపతులుగా పనిచేశారు.
- రేచర్ల వెలమల రాజధానిగా రాచకొండ, దేవరకొండ.
- పరిపాలన సౌలభ్యం కోసం తన రాజ్యాన్ని 2 భాగాలుగా విభజించాడు.
- రాచకొండను రాజధానిగా పాలించిన వారు రాచకొండ వెలమలు
- దేవరకొండను రాజధానిగా పాలించిన వారు దేవరకొండ వెలమలు.
- మునునూరి నాయకులను అంతమొందించిన వారు రాచకొండ వెలమలు.

**రాచకొండ వెలమ రాజ్య ముఖ్య పాలకులు**

- సింగమ నాయకుడు
- అనవోతా నాయకుడు
- 2వ అనవోతా నాయకుడు
- కుమార సింగమ నాయకుడు
- రావు మాదా నాయకుడు
- 3వ సింగమ నాయకుడు

**సింగమ నాయకుడు (1326-61)**

- స్వతంత్ర వెలమ రాజ్య స్థాపకుడు
- ఇతను తన పూర్వీకుల్లాగా కాకతీయ ప్రతాప రుద్రుడి దగ్గర సైన్యాధిపతిగా పనిచేసే ప్రతాప రుద్రుడిని మెప్పించి అతని దగ్గర నుంచి 80 వరాలను పొంది అశీతి వరాల సింగమ నాయుడు అని ప్రసిద్ధి పొందాడు.
- ఆంధ్ర నాయకులు మునునూరి కాపయనాయకుని నాయకత్వంలో ముస్లింలపై దాడి చేసినపుడు అతను కాపయ నాయకుడికి అనుచరుడై సహకరించాడు.
- తదుపరి కాపయ నాయకత్వాన్ని ధిక్కరించి ఆమనగల్లును రాజధానిగా చేసుకొని స్వతంత్ర వెలమ రాజ్యాన్ని స్థాపించాడు.
- కృష్ణా- తుంగభద్ర నదుల మధ్య అంతర్వేది, ఏలేశ్వరం ప్రాంతాలను ఆక్రమించి రాజ్య విస్తరణ చేశాడు.



గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**సింగమ నాయకుడి కుమారులు**

1) అనవోతా నాయకుడు
2) మాదా నాయకుడు

- సింగమ నాయకుడి మరణంతో కాకతీయ సేనాపతుల తరం అంతరించినది.
- అనవోతా నాయకుడు (1361-84)
- ఇతని రాజధాని రాచకొండ. ఇతని విజయాలను గురించి వర్ణించేది వెలుగోటి వారి వంశావళి

**ఇతని బిరుదులు**

- సోమకుల పరశురామ
- ఆంధ్రదేశాదీశ్వర
- హిందూ రాయ సురత్రాణ
- ఖడ్గ నారాయణ
- జగనిబ్బగొండ
- ఇతను రాచకొండ నిర్మాత. రాచకొండను శత్రు దుర్భేధ్యమైన దుర్గంగా నిర్మించి రాజధానిని ఆమనగల్లు నుంచి రాచకొండ (నల్లగొండ)కు మార్చాడు.
- తండ్రి సింగమ నాయకుడి మరణానికి కారణమైన జల్లిపల్లి సోమ క్షత్రియులను ఓడించి సోమకుల పరశురామ అనే బిరుదును పొందాడు.
- 1368లో జరిగిన భీమవరం యుద్ధంలో ముసునూరి కాపయ నాయకుడిని వధించి వరంగల్‌ను ఆక్రమించి ముసునూరి వంశాన్ని అంతం చేసి ఆంధ్రదేశాదీశ్వర అనే బిరుదును పొందాడు.
- వరంగల్ ఆక్రమణ తర్వాత అనవోతానాయకుని రాజ్యం గోదావరి నదికి శ్రీశైలానికి మధ్య తెలంగాణలో విస్తరించింది. నాడు మొదలు ఒక శతాబ్దం వరకు తెలంగాణ రేచర్ల వెలమల ఆధిపత్యంలో ఉంది. ఇతని కాలంలో వెలమలకు రెడ్డి రాజులకు మధ్య ఘర్షణలు ప్రారంభమై రెడ్డి రాజులతో పోరాడి శ్రీశైలం వరకు రాజ్యాన్ని విస్తరించాడు
- ఇతను ధరణి కోట యుద్ధంలో కొండవీటి రెడ్డి రాజైన అనవోతా రెడ్డిని ఓడించి జనొబ్బగొండ బిరుదును పొందాడు.
- ఇతను రాచకొండలో నిర్మించిన చెరువులు రాయసముద్రం, అనవోతు సముద్రం. ఇతను బహమనీ సుల్తాన్‌లతో మైత్రి వహించాడు. పరిపాలనా సౌలభ్యం కోసం తన రాజ్యాన్ని 2గా విభజించి తను రాచకొండ రాజుగా, తన తమ్ముడైన మాదా నాయకుడిని దేవర కొండకు రాజుగా నియమించాడు. నాటి నుంచి రాచకొండను అనవోతా నాయకుడి సంతతి, దేవరకొండను మాదా నాయకుడి సంతతి పరస్పర సహకారంతో పాలించారు.

**కుమార సింగమనాయకుడు (1384-99)**

**ఇతనికి గల ఇతర పేర్లు**

2వ సింగమ నాయకుడు
కుమార సింగ భూపాలుడు
సర్వజ్ఞ సింగభూపాలుడు

**బిరుదులు**

కళ్యాణ భూపతి
ఆంధ్ర మండలాదీశ్వర
సర్వజ్ఞ
ప్రతిదండ భైరవ
సర్వజ్ఞ చూడామణి
ఖడ్గ నారాయణ
సర్వజ్ఞ చక్రవర్తి
లక్ష్య, లక్షణవేణి

- ఇతను స్వయంగా కవి, గొప్ప విద్వాంసుడు. ఇతని రచనలు- రసార్ణవసుధాకరం, రత్న పాంచాలిక, సంగీత సుధాకరం.
- ఇతని ఆస్థాన కవులు విశ్వేశ్వరుడు, బొమ్మకంటి అప్పయార్యుడు.
- విశ్వేశ్వరుడు రచించిన అలంకార శాస్త్ర గ్రంథం - చమత్కార చంద్రిక
- 2వ సింగమ నాయకుడు విశ్వేశ్వరుడిని సాహిత్యశిల్పాది అని వర్ణించాడు.
- చమత్కార చంద్రిక, 2వ సింగమ నాయకుడు యువరాజుగా ఉన్నప్పుడు కళ్యాణి దుర్గాన్ని జయించి, కళ్యాణి భూపతి బిరుదును ధరించినట్లు తెలుపుతున్నది.
- ఇతను బహమనీలతో మైత్రి వహించి విజయ నగర రాజులతో యుద్ధాలు చేశాడు.
- ఇతని సమకాలీనులు
- బహమనీలు- ఫిరోజ్‌షా
- విజయనగర రాజులు - 2వ హరిహరరాయలు
- రెడ్డి రాజులు - కుమార గిరి రెడ్డి

**2వ అనవోతా నాయకుడు (1399-1421)**

- ఇతడికి గల ఇతర పేర్లు
- ఇమ్మడి అనవోతా నాయకుడు
- పిన్న అన్నమ నాయకుడు
- ఇతని చరిత్రకు ప్రధాన ఆధారం - వెలుగోటి వారి వంశావళి

**ఇతని సమకాలీనులు**

- బహమనీలు- ఫిరోజ్‌షా
- విజయనగర రాజులు - మొదటి దేవరాయులు
- కొండవీడు రెడ్డి రాజులు - పెద కోమటి వేమా రెడ్డి
- రాజమహేంద్ర రెడ్డిరాజు - కాటయ వేమారెడ్డి.
- కొండవీడు రెడ్డి రాజైన కుమార గిరి రెడ్డి కాలం (1386-1402)లో కొండవీడు పక్షాన యుద్ధాలు చేసిన అతని బావమరిది - కాటయ వేమారెడ్డి
- కాటయ వేమారెడ్డి కూతురు రెడ్డి రాణి అనితల్లి కలువచేరు శాసనాన్ని జారీ చేసింది.
- రెడ్డిరాజు కుమార గిరిరెడ్డి, కాటయ వేమారెడ్డి జయించిన ప్రాంతాలతో రాజమహేంద్రవర రాజ్యాన్ని ఏర్పాటు చేసి తన కుమారుడైన అనవోతా రెడ్డిని ప్రతినిధిగా నియమించాడు.
- తదుపరి అనవోతా రెడ్డి అకాల మరణంతో కుమార గిరి రెడ్డి రాజమహేంద్రవర రాజ్యాన్ని కాటయ వేమారెడ్డికి ఇచ్చాడు. ఈ సంఘటనతో రెడ్డి రాజ్యం రెండుగా విభజించబడి అంతర్యుద్ధం ప్రారంభమైంది.
- 2వ అనవోతా నాయకుడు కాలంలో నాటి రాజకీయ వ్యవస్థలో పెనుమార్పులు సంభవించాయి.
- రేచర్ల వెలమల మిత్రులైన బహుమనీ సుల్తాన్‌లతో వారి ఆగర్భ శత్రువులైన కొండవీడు రెడ్డి రాజులు మైత్రీ చేసుకోవడంతో ఈ మైత్రిని సహించలేక రేచర్ల వెలమలు వారి ఆగర్భ శత్రువులైన విజయనగర రాజ్యం, రాజ మహేంద్ర రెడ్డి రాజ్యంతో మైత్రి చేసుకున్నారు.
- ఈ అనూహ్య పరిణామాలు తర్వాత కాలంలో రేచర్ల వెలమలకు ప్రమాదంగా మారి వారి వంశ పతనానికి దారితీశాయి.

**రావే మాదా నాయకుడు (1421-30)**

- ఇతను రెండో అనవోతనాయకుడి సోదరుడు. గొప్ప విద్వాంసుడు, వైష్ణవ మతాభిమాని.
- ఇతడే రామనుజాచార్యుడి కుమారుడైన వెంకటాచార్యుడి శిష్యుడు.
- ఇతను రామాయణానికి రాఘవీయం అనే వ్యాక్యను రాసి శ్రీరామునికి అంకితమిచ్చాడు.
- ఇతని భార్య నాగాంబిక రాచకొండ సమీపంలో దేవలమ్మ నాగారం వద్ద నాగసముద్రం అనే తటాకాన్ని నిర్మించినది.
- ఇతని కాలంలో రేచెర్ల వెలమరాజ్యం విచ్ఛిన్నం ప్రారంభమైంది. బహమనీ రాజ్య అన్యాక్రాంతమైంది.
- ఇతని కాలంలోనే బహమనీ సుల్తాన్ అహమ్మద్‌షా సేనాని ఆజంఖాన్ వరంగల్‌పై దాడి చేసి వరంగల్‌ను ఆక్రమించగా మాదా నాయకుడు బహమనీ సుల్తాన్‌తో సంధి చేసుకొని వరంగల్‌ను తిరిగి పొందాడు.

**మూడో సింగమ నాయకుడు (1430-75)**

- రేచెర్ల వెలమ రాజుల్లో చివరి వాడు. రాచకొండ వెలమ రాజ్యాన్ని అత్యధిక కాలం పాలించాడు.

**ఇతడికి గల ఇతర పేర్లు:**

- ముమ్మడి సింగ భూపాలుడు
- సర్వజ్ఞ రావు సింగమ నాయుడు
- ఇతని ఆస్థానాన్ని రెడ్డి రాజ్య విద్యాధికారి శ్రీనాథుడు సందర్శించాడు.
- ఇతను పోషించిన కవుల్లో ముఖ్యులు పోతన, గౌరన, కొరవి గోపరాజు
- ఇతని ఆస్థానంలో వేదాంత దేశకుడి కుమారుడైన నయనా చార్యులు ఉన్నాడు. అతను వైష్టవ మత వ్యాప్తికి కృషి చేశాడు.
- ఇతను కలింగ గజపతులైన కపిలేశ్వరుడు, హంవీరుడు, విజయనగర రాజుల సాయంతో బహమనీలను ప్రతిఘటించిన్పటికీ ఫలితం దక్కలేదు.
- తదుపరి బహమనీ సుల్తాన్ 3వ మహమ్మద్‌షా (1463-82) సేనాని నిజాం ఉల్‌ముల్క్ ఖైరీ 3వ సింగమ నాయకుడిని ఓడించడంతో రేచర్ల వెలమ రాజ్యం అస్తమించినది.
- 1475 నాటికి తెలంగాణ పూర్తిగా బహమనీల వశమయి ఆజంఖాన్ ఓరుగల్లుకు ప్రతినిధిగా నియమించబడ్డాడు.
- తదుపరి రాజ్యాన్ని కోల్పోయిన రేచర్ల వెలమలు విజయనగర ఆస్థానాన్ని ఆశ్రయించి వారి కొలువులో ఉద్యోగులుగా చేరారు.

**జీవీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో**

## విద్య, ఉద్యోగ సమాచారం

### నిట్‌లో ఎంఏ ప్రవేశాలు

**రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.**

- **కోర్సు:** ఎంఏ (డెవలప్‌మెంట్ స్టడీస్) - 2024-25 విద్యాసంవత్సరానికి
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో బీటెక్, బీఏ, బీఎస్సీ, బీకాం ఉత్తీర్ణత. ఆనర్స్ డిగ్రీ చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 20
- **వెబ్‌సైట్:** http://www.nitrkl.ac.in

### ఎన్‌ఎఫ్‌సీలో...

**హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్‌ఎఫ్‌సీ)లో అడహక్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** జనరల్ డ్యూటీ ఆఫీసర్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జూన్ 24
- **వెబ్‌సైట్:** www.nfc.gov.in

### టీసీఎల్‌లో..

**రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోని ట్రూప్ కంఫర్ట్స్ లిమిటెడ్ (టీసీఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్ సెక్యూరిటీ అండ్ అడ్మినిస్ట్రేషన్, సివిల్ ఇంజినీర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 28
- **వెబ్‌సైట్:** https://www.troopcomfortslimited.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్-1 : జనరల్ ఎస్సే, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

# పార్లమెంట్ సందర్భంలో 'గిలెటిన్' అంటే ఏమిటి?



గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

1. నేరమయ రాజకీయాలపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ?
1) శ్రీకృష్ణ కమిటీ
2) తార్కుండే కమిటీ
3) వోరా కమిటీ
4) దినేష్ గోస్వామి కమిటీ

2. కింది వాటిలో ఏది రిట్ కాదో గుర్తించండి?
1) సెర్షియోరరీ 2) క్విడ్ వారెంటో
3) మాండమస్ 4) కో వారెంటో

3. రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల సంఖ్యపై పరిమితిని ఎవరు నిర్ణయిస్తారు?
1) ముఖ్యమంత్రి
2) శాసనసభ స్పీకర్
3) రాజ్యాంగం 4) గవర్నర్

4. రాజ్యాంగంలోని 279(ఎ) అధికరణం అమల్లోకి వచ్చిన తరువాత ఎంత సమయం లోపల జీఎస్టీ కౌన్సిల్‌ని ఏర్పాటు చేయాలి?
1) 60 రోజులు 2) 90 రోజులు
3) 120 రోజులు 4) 180 రోజులు

5. పార్లమెంటులో నక్షత్రపు గుర్తు గల ప్రశ్న అంటే ఏమిటి?
1) మౌలిక సమాధానం అవసరమైన ప్రశ్న
2) ముఖ్యమైన ప్రశ్న
3) రాతపూర్వకమైన సమాధానం అవసరమైన ప్రశ్న
4) అనుబంధ ప్రశ్నలు లేని ప్రశ్న

6. కేవలం లోక్‌సభ సభ్యులు మాత్రమే ఉండే కమిటీ?
1) మహిళా సాధికారత కమిటీ
2) ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ
3) అంచనాల కమిటీ
4) ప్రైవేటీకావు

7. భారత ఎన్నికల సంఘానికి సంబంధించి కింది వాటిలో తప్పు సమాధానం గుర్తించండి?
1) ఎన్నికల సంఘం సభ్యులకు ప్రధాన ఎన్నికల అధికారితో సమానమైన అధికారాలు లేవు
2) ఎన్నికలకు సంబంధించిన అన్ని వివాదాలను ఎన్నికల సంఘం నిర్ణయించదు
3) భారత ఎన్నికల సంఘానికి రాజ్యాంగహోదా ఉంది
4) అన్ని సందర్భాల్లో ఓటర్ల జాబితా సిద్ధంగా ఉంచడం ఎన్నికల సంఘం బాధ్యత

8. కాకా కాలేల్కర్ సంఘం అంటే ఏమిటి?
1) మొదటి వెనుకబడిన తరగతుల సంఘం
2) రాష్ట్ర పునర్వ్యవస్థీకరణపై మొదటి సంఘం
3) సరిహద్దు వివాదాలపై మొదటి సంఘం
4) చిన్న తరహా పరిశ్రమలపై మొదటి సంఘం

9. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌ను అంబేద్కర్ మృతప్రాయం అని అన్నారు?
1) 356 ఆర్టికల్ 2) 368 ఆర్టికల్
3) 370 ఆర్టికల్ 4) 352 ఆర్టికల్

10. ప్రతి సంవత్సరం జనవరి 9న ప్రవాసీ భారతీయ దినోత్సవాన్ని జపరడానికి కారణం?
1) మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుంచి తిరిగి వచ్చిన రోజు
2) డా. కొట్నిస్ చైనా వెళ్లిన రోజు
3) నేతాజీ జర్మనీ వెళ్లిన రోజు
4) భికాజీ కామా ఫ్రాన్స్ నుంచి తిరిగి వచ్చిన రోజు

11. భారత రాష్ట్రపతిని సంబోధించే సరైన విధానం?
1) His Lord Ship
2) His Honour
3) His Highness
4) His Excellency

12. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) జస్టిస్ టి.ఎస్ ఠాకూర్
2) డి.వై. చంద్రచూడ్
3) జస్టిస్ హెచ్.ఎల్.దత్తు
4) జస్టిస్ జె.ఎస్. ఖేహర్

13. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ కింద రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను లోక్‌సభకు నామినేట్ చేసేవారు?
1) 231 2) 230
3) 331 4) 330

14. విధాన సభ ఎన్నికల్లో ఒక అభ్యర్థి కనీసం ఎన్ని ఓట్లు సాధించకపోతే ధరావతు కోల్పోతాడు?
1) లెక్కించిన ఓట్లలో 6వ వంతు కంటే తక్కువ
2) లెక్కించిన ఓట్లలో ఐదో వంతు కంటే తక్కువ
3) లెక్కించిన ఓట్లలో 10వ వంతు కంటే తక్కువ
4) లెక్కించిన ఓట్లలో 8వ వంతు కంటే తక్కువ

15. కింది వారిలో స్థానిక స్వపరిపాలన పితగా పేరు పొందినది ఎవరు?
1) మేయో 2) రిప్పన్
3) మెకాలే 4) కార్న్‌వాలిస్

16. కింది వారిలో ఏది రాజమన్నార్ కమిటీ సిఫారసు కాదు?
1) అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటు
2) ఆర్టికల్ 356 దుర్వినియోగాన్ని అరికట్టడం
3) ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థను రద్దు చేయడం
4) గవర్నర్ వ్యవస్థను పటిష్ట పరచడం

17. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ మనదేశాన్ని 'ఇండియా' లేదా 'భారత్' అని అభివర్ణించింది?
1) ఆర్టికల్ 3 2) ప్రవేశిక
3) ఆర్టికల్ 2 4) ఆర్టికల్ 1

18. కింది వారిలో రాజ్యాంగ సభకు చెందిన రాష్ట్రాల కమిటీ చైర్మన్ ఎవరు?
1) బి.ఆర్. అంబేద్కర్
2) వల్లభాయ్ పటేల్
3) బాబు రాజేంద్రప్రసాద్
4) జవహర్‌లాల్ నెహ్రూ

19. భారతదేశంలో జాతీయ మానవ హక్కుల సంఘం ఎప్పుడు స్థాపించబడింది?
1) 1989 2) 1993
3) 1991 4) 1995

20. భారత్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం వీగిపోతే ఎవరు రాజీనామా చేస్తారు?
1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) ప్రభుత్వం 4) లోక్‌సభ స్పీకర్

21. రాష్ట్రపతి ఎన్నికకు ఎవరు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు?
1) లోక్‌సభ సెక్రటరీ జనరల్, రాజ్యసభ సెక్రటరీ జనరల్ వంతుల వారీగా
2) లోక్‌సభ సెక్రటరీ జనరల్
3) రాజ్యసభ సెక్రటరీ జనరల్
4) ప్రధాన ఎన్నికల అధికారి

22. జెర్రీ మాండరింగ్ అంటే ఏమిటి?
1) రాజకీయ ప్రయోజనం కోసం నియోజక వర్గాలను పునర్ వ్యవస్థీకరించడం
2) బల ప్రయోగం ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోయడం
3) కుట్ర పూరితంగా దేశాన్ని విభజించడం
4) అక్రమ నగదు బదిలీ చేసే ఒక పద్ధతి

23. రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ చట్టం నిర్ధారించిన పద్ధతి అనే మాటలను ఏ దేశ రాజ్యాంగ స్ఫూర్తితో పొందు పరచడం జరిగింది?
1) బ్రిటన్ 2) జపాన్
3) కెనడా 4) ఐర్లాండ్

24. రాజ్యాంగ పరిషత్‌లో మార్పు చెందే సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించగలిగే సదుపాయం ఉండాలని కోరినవారు ఎవరు?
ఎ) హెచ్.వి. కామత్
2) కె.ఎం. మున్షి
3) శ్యామాప్రసాద్ ముఖర్జీ
4) బి. గోపాలస్వామి అయ్యంగార్

25. పెరెన్స్ పాట్రియే అంటే?
1) తమను తాము రక్షించుకోలేని పౌరులకు చట్టపరమైన రక్షణ కల్పించే అధికారం
2) రెండు లేదా అంతకంటే ఎక్కువ న్యాయసాధనాల మధ్య అస్థిరత లేదా వైరుధ్యం
3) రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై శాసనాలను చేసే అధికారం పార్లమెంట్‌కు లేదు
4) పార్లమెంట్ చేసిన శాసనాలను వివరించడం కోర్టుల బాధ్యత

26. జూలై 2016లో భారతదేశంలోని మొదటి ఇ-న్యాయ స్థానం (కాగితపు రహిత న్యాయస్థానం) ఏ ఉన్నత న్యాయస్థానంలో ప్రారంభించారు.
1) హైదరాబాద్ 2) ముంబయి
3) ఢిల్లీ 4) బెంగళూరు

27. లోక్‌సభలో సభ్యుడు కానప్పటికీ, సభా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కింది వారిలో ఎవరికి ఉన్నది?
1) అటార్నీ జనరల్
2) ఉప రాష్ట్రపతి
3) సొలిసిటర్ జనరల్
4) భారత ప్రధాన న్యాయమూర్తి

28. పార్లమెంట్ సందర్భంలో 'గిలెటిన్' అంటే ఏమిటి?
1) ఏ చర్చ లేకుండా బిల్లులను ఆమోదించడం
2) వాకౌట్
3) సభని స్తంభింపచేయడం
4) బడ్జెట్ వ్యయంలో కోత

29. జిల్లా సదర్ న్యాయస్థానాలు, నిజామత్‌ల స్థానంలో కలకత్తా, మద్రాస్, బొంబాయిల్లో ఉన్నత న్యాయస్థానాలు ఏర్పాటు చేసిన సంవత్సరం ఏది?
1) 1858 2) 1853
3) 1856 4) 1865

30. భారత చట్టాలను క్రోడీకరించడానికి ఏర్పాటు చేసిన న్యాయ కమిషన్‌కు ఎవరు నేతృత్వం వహించారు?
1) మింటో 2) మెకాలే
3) చేమ్స్‌ఫర్డ్ 4) మార్లే

31. భారత్‌లో ఓటర్లను నమోదు చేయవలసిన బాధ్యత ఎవరిది?
1) రాష్ట్ర ప్రభుత్వం 2) ఓటర్లు
3) ఎన్నికల సంఘం
4) మున్సిపాలిటీ లేదా పంచాయతీ

32. పార్లమెంట్ ఆమోదం లేకుండా రాష్ట్రపతి పాలన ఎంతకాలం సాగించవచ్చు?
1) మూడు నెలలు
2) ఒక నెల
3) ఆరు నెలలు
4) రెండు నెలలు

43. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఇచ్చే వివిధ అనుమతుల కోసం భారత ఎన్నికల కమిషన్ ఇటీవల ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఉపయోగిస్తున్న ఏకగవాక్ష విధానం పేరు ఏమిటి?
1) సువిధ 2) సమాధాన్
3) సుగం 4) అనుమతి

34. జమ్మూ-కశ్మీర్ శాసనసభలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ భూభాగానికి ఎన్ని శాసనసభ నియోజక వర్గాలు కేటాయించబడ్డాయి?
1) 20 2) 24 3) 28 4) 32

35. డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలోని ఏ నిబంధనం రాజ్యాంగ ఆత్మ, హృదయం అని వర్ణించారు?
1) 17 2) 21 3) 32 4) 33

36. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ గ్రామ పంచాయతీ వ్యవస్థను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తుంది?
1) 42 2) 43 3) 40 4) 41

37. కింది వాటిలో ఏ దశలో, లోక్‌సభలో ఒక బిల్లుపై ఓటింగ్ జరుగుతుంది?
1) మూడో పఠనం 2) మొదటి పఠనం
3) రెండో పఠనం 4) నాలుగో పఠనం

38. లోక్‌సభ విధాన నియమావళిలోని ఏ ఆర్టికల్ ప్రకారం, బడ్జెట్‌ని 2 లేదా 3 భాగాలుగా ప్రవేశ పెట్టవచ్చు?
1) ఆర్టికల్ 213 2) ఆర్టికల్ 221
3) ఆర్టికల్ 220 4) ఆర్టికల్ 215

39. జనగణన 2001 ఆధారంగా ఏర్పాటైన పార్లమెంట్ నియోజక వర్గాల పరిధి ఏ సంవత్సరం తర్వాత వచ్చే మొదటి జనగణన వరకు అమల్లో ఉంటుంది?
1) 2021 2) 2026
3) 2015 4) 2022

40. ఏ ఉపరాష్ట్రపతి, తాత్కాలిక రాష్ట్రపతిగా ఉండి రాష్ట్రపతిగా పోటీ చేయడానికి పదవికి రాజీనామా చేశారు?
1) వి.వి. గిరి
2) సర్వేపల్లి రాధాకృష్ణన్
3) జాకీర్ హుస్సేన్
4) ఆర్. వెంకట్రామన్

41. కింది వారిలో ఎవరు రాజ్యాంగపరిషత్‌లో సభ్యులు కాదు?
1) మహమ్మద్ అలీ జిన్నా
2) కె.ఎం. మున్షీ
3) ఆచార్య కృపలానీ
4) శ్యామాప్రసాద్ ముఖర్జీ

42. రాష్ట్ర విధాన మండలిని ఏర్పాటు చేయడం లేదా రద్దు చేసే విధానం?
1) సాధారణ మెజారిటీతో రాజ్యాంగ సవరణ
2) 2/3వంతు మెజారిటీ రాజ్యాంగ సవరణ
3) రాష్ట్ర శాసనసభ 2/3 వంతు మెజారిటీతో ఆమోదించిన తర్వాత పార్లమెంట్ చట్టం ద్వారా
4) నేరుగా పార్లామెంటే సాధారణ మెజారిటీ ద్వారా

43. గిరిజన ప్రాంతాల ఉప ప్రణాళికలో ఏ విధానాన్ని అమలు చేశారు?
1) కింది నుంచి పైకి
2) పై నుంచి కిందికి
3) రంగాల వారీ విధానం
4) ఒక నిర్దిష్ట విధానం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-2 | 3-3 | 4-1 |
| 5-1 | 6-3 | 7-1 | 8-1 |
| 9-2 | 10-1 | 11-4 | 12-2 |
| 13-3 | 14-1 | 15-2 | 16-4 |
| 17-4 | 18-4 | 19-2 | 20-3 |
| 21-1 | 22-1 | 23-2 | 24-1 |
| 25-1 | 26-1 | 27-1 | 28-1 |
| 29-4 | 30-2 | 31-3 | 32-4 |
| 33-1 | 34-2 | 35-3 | 36-3 |
| 37-1 | 38-1 | 39-2 | 40-1 |
| 41-1 | 42-2 | 43-1 | |

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.